# ఏపీ టెట్ పేపర్ 1 మాదిరి ప్రశ్నాపత్రం

| సబ్జెక్ట్ | కంటెంట్ | మెథడాలజీ | మొత్తం |
|---|---|---|---|
| 1. శిశువికాసం-పెడగాజీ | 30 | - | 30 |
| 2. భాష-1-తెలుగు | 24 | 06 | 30 |
| 3. భాష-2-ఇంగ్లీష్ | 24 | 06 | 30 |
| 4. గణితం | 24 | 06 | 30 |
| 5. పరిసరాల విజ్ఞానం | 24 | 06 | 30 |

**మొత్తం మార్కులు = 150** **మొత్తం ప్రశ్నలు = 150**

## శిశువికాసం-పెడగాజీ

1. నూతన సమాచారం, అనుభవాలకు, ప్రతిస్పందనగా ప్రస్తుతం ఉన్న స్కీమాలో పరివర్తనలు?

ఎ) సాంశీకరణం బి) అనుగుణ్యం

సి) అధిసంజ్ఞానం డి) మహాస్కీమా

2. సంతోష్‌కు ఇంగ్లాండ్‌లో తాను ఇష్టపడే ఉద్యోగావకాశం లభించింది. కానీ వృద్ధులైన తల్లిదండ్రులను ఒంటరిగా వదిలి ఉద్యోగానికి వెళ్లాలా, వద్దా అని నిర్ణయించుకోలేకపోయాడు. అతను ఎదుర్కొంటున్న సంఘర్షణ?

ఎ) ఉపగమ-ఉపగమ బి) పరిహార-పరిహార

సి) ఉపగమ-పరిహార డి) ద్వి ఉపగమ

3. అతి అభ్యసనం దేనికి దారి తీస్తుంది?

ఎ) స్మృతిని పెంచుతుంది బి) సందిగ్ధత

సి) తక్కువ ధారణ డి) స్మృతిని కోల్పోవడం

4. మానవ జీవితంలో చాలా క్లిష్టమైన దశ?

ఎ) ఉత్తర బాల్య దశ బి) పూర్వ బాల్య దశ

సి) శైశవ దశ డి) పూర్వకౌమార దశ

5. వ్యక్తులు విశ్వవ్యాప్తమైన నైతిక విలువలు అనుసరించాలని అనుకొనేస్థాయి?

ఎ) సంప్రదాయస్థాయి బి) ఉత్తర సంప్రదాయ స్థాయి

సి) పూర్వ సంప్రదాయస్థాయి డి) పైవన్నీ

www.sakshieducation.com

6. ఉద్వేగాలను, అనుకూల ప్రతికూల ఉద్వేగాలను వర్గీకరించింది ఎవరు?
ఎ) లాటన్ బి) ఫ్రాయిడ్ సి) కేథరిన్ బ్రిడ్జిస్ డి) కెం.ఎం. బన్‌హామ్

7. మానవుల్లో పరిమాణాత్మక మార్పులు?
ఎ) వికాసం బి) పెరుగుదల సి) పరిణతి డి) అభ్యసనం

8. పెంపుడు శిశువులపై పరిశోధనలు జరిపి పరిసర ప్రాముఖ్యాన్ని తెలిపింది ఎవరు?
ఎ) కల్లికాక్ బి) డగ్‌డేల్ సి) స్కాడక్ డి) గోడార్డ్

9. సొమాటోటోనియా రకానికి చెందిన వ్యక్తులకు కింది లక్షణం ఉంటుంది?
ఎ) సాహస ప్రవృత్తి బి) భోజన ప్రియత్వం
సి) నిద్రలోలురు డి) సాహిత్యప్రియులు

10. మాస్టర్ గ్లాండ్‌గా పిలిచే గ్రంథి?
ఎ) థైరాయిడ్ బి) అడ్రినల్ సి) పిట్యూటరీ డి) పారాథైరాయిడ్

11. వ్యక్తి అధ్యయన పద్ధతికి మరో పేరు?
ఎ) క్రమాభివృద్ధి పత్రం బి) చికిత్సా పద్ధతి
సి) సంఘటన రచనా పద్ధతి డి) పరీక్షా పద్ధతి

12. అభ్యసన ప్రక్రియను గురించి తొలిసారిగా శాస్త్రీయ ప్రయోగాలు చేసింది?
ఎ) పావ్‌లోవ్ బి) థారన్‌డైక్ సి) స్కిన్నర్ డి) కొహ్లెర్

13. గుణాలు, విలువలు సంయుక్తంగా కనిపించే భావన?
ఎ) సంబంధిత భావన బి) నిబంధిత భావన
సి) సంయోజక భావన డి) నియోజక భావన

14. హెర్బర్ట్ తయారు చేసిన బోధన పద్ధతిలో మొదటి దశ?
ఎ) సంసిద్ధత బి) అభ్యాసం సి) పరీక్ష డి) మూల్యాంకనం

15. రోజా అనే అమ్మాయికి పియానో వాయించడం వచ్చు, అది హార్మోనియం వాయించడంలో తోడ్పడితే ఆ అభ్యసన బదలాయింపు?
ఎ) ప్రతికూల బదలాయింపు బి) అనుకూల బదలాయింపు
సి) ద్విపార్శ్వ బదలాయింపు డి) శాశ్విత బదలాయింపు

16. అభ్యసన రేఖ సాధారణంగా
ఎ) క్రమమైనది బి) అక్రమమైనది

సి) ఊర్ధ్వముఖమైనది　　డి) అధోముఖమైనది

17. స్వల్పకాలిక స్మృతి గుర్తుండే సమయం?

ఎ) 20 నిమిషాలు　　బి) 30 నిమిషాలు

సి) 20 నుంచి 30 సెకన్లు　　డి) 2 నిమిషాలు

18. ప్రాథమిక భావనల ప్రకారం బోధన?

ఎ) ఏక ధృవ ప్రక్రియ　　బి) ద్వి ధృవ ప్రక్రియ

సి) త్రి ధృవ ప్రక్రియ　　డి) బహు ధృవ ప్రక్రియ

19. ప్రాజెక్ట్ అంటే ''సహజ వాతావరణంలో పూర్తి చేసే సమస్య'' అని చెప్పింది?

ఎ) స్టీవెన్సన్　　బి) కిల్‌పాట్రిక్　　సి) జాన్‌డ్యూయి　　డి) బల్లార్డ్

20. సామూహిక చర్చల వల్ల అభ్యసనం మెరుగుపడుతుందని తెలిపిన శాస్త్రవేత్త?

ఎ) పావ్‌లోవ్　　బి) థారన్‌డైక్　　సి) వైగోట్‌స్కీ　　డి) స్కిన్నర్

21. విద్యార్థులకు బహుళ పాఠ్యపుస్తకాలను సూచించింది?

ఎ) యశ్‌పాల్ కమిటీ　　బి) ఎన్‌సీఎఫ్-2005

సి) ఎన్‌పీఈ-2006　　డి) రామ్మూర్తి కమిటీ

22. కింది వాటిలో చర్యాంతర్గత దశలో లేనిది?

ఎ) గ్రహింపు　　బి) నిర్ధారణ

సి) ప్రతిచర్య ప్రక్రియ　　డి) పథక రచన

23. పాఠ్యబోధన పరిశీలన వీరికి ఉద్దేశించింది?

ఎ) ఉపాధ్యాయులు　　బి) విద్యార్థులు

సి) ఛాత్రోపాధ్యాయులు　　డి) ప్రధానోపాధ్యాయులు

24. బ్లూప్రింట్ తయారు చేయకుండానే ఒక ఉపాధ్యాయుడు నికషను తయారు చేశాడు. అందులో లోపించిన అంశం?

ఎ) విషయ సప్రమాణత　　బి) తయారీ సప్రమాణత

సి) కాంకరెంట్ సప్రమాణత　　డి) ప్రిడక్టివ్ సప్రమాణత

25. వీరి కోసం బోధన ఒక ప్రణాళికీకృత కృత్యంగా ఉండాలి?

ఎ) అశిక్షితులైన ఉపాధ్యాయులు　　బి) శిక్షితులైన ఉపాధ్యాయులు

సి) నూతన ఉపాధ్యాయులు　　డి) ఉపాధ్యాయులందరు

www.sakshieducation.com

26. కింది వాటిలో ఒకటి అభ్యసనాన్ని పెంపొందిస్తుంది?

ఎ) ఆర్జన కోసం అభ్యసనం
బి) బహుమతుల కోసం అభ్యసనం
సి) పరీక్షల కోసం అభ్యసనం
డి) నేర్చుకోవడం కోసం అభ్యసనం

27. వార్షిక పరీక్షల నిర్వహణ అనేది?

ఎ) అభ్యసనం కోసం మదింపు
బి) సమగ్ర మూల్యాంకనం
సి) అభ్యసన మదింపు
డి) నిర్ణయ ప్రమాణ సూచక మూల్యాంకనం

28. ఎరుపు, ఆకుపచ్చ, నారింజ వంటి ట్రాఫిక్ సంకేతాలను పాటించడం ఈ రకమైన అభ్యసన స్థిరాంకానికి చెందుతుంది?

ఎ) అంతర దృష్టి
బి) ఆవిష్కరణ
సి) నిబంధనం
డి) కార్యక్రమయుత నిబంధనం

29. కింది వాటిలో వినూత్నంగా సమస్యను పరిష్కరించడానికి అనువైన ఉపగమనం?

ఎ) సంప్రదాయక - నిబంధనం
బి) కార్యసాధక - నిబంధనం
సి) యత్న - దోష
డి) గెస్టాల్ట్

30. కింది నికషలలో ఒకదానిలో అస్పష్ట ఉద్దీపనలుంటాయి?

ఎ) ప్రక్షేపక
బి) నిర్ధారణ మాపకనలు
సి) శోధిక
డి) అప్రక్షేపక

www.sakshieducation.com

## తెలుగు (కంటెంట్)

ప్రశ్నలు (31-34)

మొదట నాశపెట్టి తుదిలేదు పొమ్మను
పరమ లోభులైన పాపులకును
ఉసురు తప్పకుంట నుండేలు దెబ్బగా
విశ్వదాభిరామ వినురవేమ!

31. మొదట ఆశపెట్టి చివరికి మొండి చూపేవారెవరు?

ఎ) నీచులు
బి) దుర్మార్గులు
సి) పాపాత్ములు
డి) వ్యర్థులు

32. పై పద్యంలో ఉసురు అనే మాటకు అర్థం?

ఎ) కోపం
బి) బాధ
సి) వేదన
డి) ఏదీకాదు

33. ఉసురు పెట్టిన వారు దేనిలా దెబ్బ తింటారని కవి పేర్కొన్నాడు?

ఎ) కత్తి
బి) రాయి
సి) బాణం
డి) బరిసె

34. పై పద్యంలో మకుటం ఏది?

ఎ) విశ్వదా బి) అభిరామ సి) వినురవేమ డి) విశ్వదాభిరామ వినురవేమ

ప్రశ్నలు (35–38)

త్రిలింగ దేశానికి రాజధాని ఓరుగల్లు పట్టణం. దాన్ని ప్రతాపరుద్ర మహారాజు పరిపాలిస్తుండేవాడు. అతని మంత్రి యుగంధరుడు. ప్రతాపరుద్రుడి వ్యవహారాల్ని చూసుకోడానికి యుగంధరుడు తన తమ్ముడు జనార్ధుడుని నియమించి వెళ్లాడు. మహారాజైన ప్రతాపరుద్రుడు ఓరుగల్లు నగరానికి చాలాదూరంలో ఉన్న అరణ్యానికి వేటకోసం వెళ్లాడు. ఆ సమయంలో ఢిల్లీ సుల్తాన్ ఘియాజుద్దీన్ తుగ్లక్ సర్వసేనాని వలీఖాన్, లక్షమందితో దండెత్తి వచ్చి ఓరుగల్లు సమీపంలో విడిది చేశాడు. అతడు జనార్ధన మంత్రిని కలిసి తాను ఢిల్లీ సుల్తాన్ దగ్గర నుంచి రాయబారికి వచ్చినట్లు చెప్పాడు. తమకు సహాయపడాలని ఢిల్లీ సుల్తాన్ ప్రార్థిస్తున్నట్లు చెప్పాడు. కానీ జనార్ధనుడు వారి ఎత్తుగడల్ని చాలా సులభంగా గ్రహించాడు. వలీఖాన్ రాయభారం నెపంతో ప్రతాపరుద్రుణ్ని ఖైదీగా బంధించి తీసుకుపోవాలని, ఆ తర్వాత త్రిలింగ దేశాన్ని పట్టడానికి ఎత్తులు వేస్తున్నాడని తెలిసిన జనార్ధనుడు వారితో పైకి స్నేహపూర్వకంగా మెలిగాడు. ప్రస్తుతం నగరంలో రాజు లేడని, ఆయన వచ్చిన వెంటనే దర్శనమిప్పిస్తానన్నాడు.

పై అపరిచిత గద్యాన్ని చదివి కింది ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి?

35. ఓరుగల్లు పట్టణం దేనికి రాజధాని?

ఎ) కళింగ దేశానికి బి) తెలుగు దేశానికి

సి) త్రిలింగ దేశానికి డి) కాకతీయ సామ్రాజ్యానికి

36. 'యుగంధరుడు' ఎవరికి మంత్రి?

ఎ) రుద్రమదేవి బి) ప్రతాపరుద్రుడు

సి) గణపతి దేవుడు డి) ప్రతాపరుద్రుడు–2

37. ఢిల్లీ సుల్తాన్ ఎవరు?

ఎ) వలీఖాన్ బి) తుగ్లక్

సి) ఘియాజుద్దీన్ తుగ్లక్ డి) మహ్మద్‌బీన్ తుగ్లక్

38. ఘియాజుద్దీన్ తుగ్లక్ ఎంతమంది సైన్యంతో ఓరుగల్లు మీదకు దండెత్తాడు?

ఎ) లక్ష బి) రెండు లక్షలు సి) మూడు లక్షలు డి) నాలుగు లక్షలు

39. వాక్యంలో పదాలను వెంటవెంటనే పలకడాన్ని ఏమంటారు?

ఎ) యోగ్యత బి) ఆసక్తి సి) ఆకాంక్ష డి) యోగ్యత, ఆకాంక్ష

www.sakshieducation.com

40. 'లోనికి రావచ్చు' అనే వాక్యం?

ఎ) ఆశ్చర్యార్థక　　బి) వ్యతిరేక, అనుమత్యర్థక
సి) అనుమత్యర్థక　　డి) సందేహార్థక

41. కింది వాటిలో దంత్య చ, జ ఉన్న పదాలను గుర్తించండి?

ఎ) చుక్క, జల్లెడ　　బి) వచనం, జగం
సి) చలనం, జయం　　డి) వచనం, జలం

42. ఒకే భాషలో ఉన్న రకాల్ని సూచించడానికి వ్యవహరించేది?

ఎ) మాండలికం　　బి) ద్విమాండలికం　　సి) అధికార భాష　　డి) ఏదీకాదు

43. అయ్యగారి పెళ్లికి అన్నీ.....?

ఎ) అడ్డంకులే　　బి) సాధ్యాలే　　సి) అపశకునాలే　　డి) బహుమతులే

44. గుమ్మడి కాయల దొంగ అంటే ఇవి తడుముకుంటారు?

ఎ) కాళ్ళు　　బి) పొట్ట　　సి) తల　　డి) భుజాలు

45. తెలుగు పద్యాల్లో ఉచ్ఛ్వాస నిశ్వాసాలు?

ఎ) ఛందస్సు　　బి) యతి　　సి) ప్రాస　　డి) 2, 3

46. 'చెరువు నీరు' అనే సమాసం?

ఎ) మిశ్రసమాసం　　బి) సిద్ధసమాసం　　సి) సాధ్యసమాసం　　డి) అచ్ఛిక సమాసం

47. 'కరిసెము' ప్రకృతి పదమేది?

ఎ) కృషి　　బి) కుషి　　సి) కురిషి　　డి) కురిసి

48. 'కవి'కి వ్యతిరేక పదం?

ఎ) సుకవి　　బి) సూకవి　　సి) నకవి　　డి) కుకవి

49. 'కలాపి'కి పర్యాయ పదాలు ఏవి?

ఎ) నెమలి, చిలుక　　బి) నెమలి, పావురము
సి) నెమలి, శిఖ　　డి) నెమలి, పిట్ట

50. 'పితామహుడు' నానార్థాలు

ఎ) బ్రహ్మ-విష్ణువు　　బి) తాత-తండ్రి
సి) తాతా-ముత్తాత　　డి) బ్రహ్మ-తాత

www.sakshieducation.com

51. 'మానవుడు' అనే వ్యుత్పత్తి పదానికి అర్థం?

ఎ) మనిషి బి) మర్త్యుడు

సి) మనువు వల్ల పుట్టినవాడు డి) ఏదీకాదు

52. పొడుపు కథలకి మరోపేరు?

ఎ) అడ్డుకథ బి) తట్టు సి) మారుకథ డి) పైవన్నీ

53. ఉపమాన ధర్మం, ఉపమేయంలో ఆరోపించటానికి అలంకారం?

ఎ) ఉపమ బి) ఉత్ప్రేక్ష సి) వృత్త్యానుప్రాసం డి) రూపకం

54. కాలాన్ని తెలిపేటపుడు ఏ ప్రత్యామ్నాయాలు వస్తాయి?

ఎ) కు బి) యొక్క సి) లోపల డి) కై

## తెలుగు (మెథడాలజీ)

55. కింది వాటిలో 'ఊష్మాలు' ఏవి?

ఎ) య, ర, ల, ళ, వ బి) త, థ, ద, ధ, న

సి) శ, ష, స, హ డి) ప, ఫ, బ, భ, మ

56. మహాకవులకు ప్రాధాన్యతనిచ్చి యుగ విభజన చేసిందెవ్వరు?

ఎ) తెలుగు సాహిత్య పరిషత్ బి) పింగళి లక్ష్మీకాంతం

సి) శ్రీనాథుడు డి) శాతవాహనులు

57. దేవాసురుల యుద్ధం, పారంపర్య ఉపదేశం, కర్మఫలానుభవం గురించి చెప్పేదేమిటి?

ఎ) ఇతిహాసం బి) పురాణం సి) శతకం డి) వాఙ్మయం

58. బోధన ప్రణాళికను, అందుకవసరమైన పరికరాలను అభివృద్ధి చేసుకోవడానికి శిశుమనస్తత్వశాస్త్ర సూత్రాలు, క్రీడా పద్ధతులు సరిపోతాయని చాలామంది విద్యావేత్తలు అంటారు. ఈ వేదనను ఏమంటారు?

ఎ) పెడగాజీ బి) సైకాలజీ సి) సైకోలోగిజం డి) ఫిలాసఫీ

59. ఉపాధ్యాయుడు ఏ పద్ధతిలో బోధించాల్సి వచ్చినపుడు ప్రతి పదం అర్థానికి కాకుండ భావానికి, సౌందర్యానికి ప్రాధాన్యమిస్తూ, కఠిన పదాలకు అర్థాలు చెబుతూ పద్యబోధన చేస్తాడు?

ఎ) ఖండ పద్ధతి బి) పూర్ణ పద్ధతి సి) పఠన పద్ధతి డి) ప్రతిపదార్థ పద్ధతి

60. బోధనాంతరం విద్యార్థులు ఆర్జించిన సామర్థ్యాలు గుర్తించడానికి ఇది తోడ్పడుతుంది?

ఎ) మాపనం బి) పూర్వనికష సి) ఉత్తర నికష డి) నికష

www.sakshieducation.com

# English (Content)

(61-65) Read the following passage carefully to answer the questions.

Lokmankya Tilak was captured and impresioned by the British. He kept himself busy in reading books. Jail was a Quiet Place where birds also never twittered. Tilak started feeding the birds. In the begening none of them touched the food crumbs, but after some days a few of the birds started comning to the place where the crumbs were left. Gradually they grew in number and began to gather around Tilak. The birds used to sit on his head and shoulder. The twittering of the birds filled, the atmosphere with sweet music. One day the Jailer, while on round came to the cell of Tilak. He was wonder struk to see the birds twittering when he peeped in. "How is it that so many birds have gathered here?" he asked. Tilak answered "My friend, I havent brought them from india. They belong to this place". The jailer was surprised to hear this. He said "No birds dare to come here as they know that people here kill them to eat". Tilak smiled and said "The birds can better differentiate between a foe and a friend".

61. In that way Tilak used to spend his time in the Jail?

a) By feeding the birds
b) By reading books
c) By chit chating with the Jailer
d) By Listening to the twittering of the birds

62. Why did Tilak used to put apart some food from his share?

a) He had enough food
b) He felt very lonely
c) He liked the birds for their twittering
d) It was his habit to keep food aside for them

63. "Gradually the grew in number" here for whom "They stand"?

a) For the prisoner
b) For shoulders
c) For books
d) For birds

64. The birds used to sit on his head and shouders, because

a) He was busy with his study
b) The birds were not afraid of him
c) They never got bored with him
d) They were called by him

65. The birds never used to come to the Jail because

a) The Prisoner used to eat them
b) They were afraied of the Jailer
c) They were afraid to Tilak
d) They did not get food to eat

66. I never <u>saw</u> him before (find out the underlined part of speech)

a) Preposition b) Conjunction c) Verb d) Adjective

67. The doctor says it is ...... hopeless case (fill in the suitable article)

a) a b) an c) the d) no article

68. .... more you read, the more you learn (choose correct article)

a) A b) An c) The d) no article

69. If we have decided earlier, we ...........

a) might have executed our plan b) may have executed our plan

c) should have executed our plan d) None

70. Please come here (Change the voice)

a) You are requested to come here b) You are ordered to come here

c) You are commanded to come here d) None

71. When did you kill the dog?

a) When was the dog killed by you? b) When did the dog be killed by you?

c) When were the dog killed by you? d) None

72. On winning the match, she said "how lucky I am today" (Change the speech)

a) She exclaimed that she was lucky that day, to win the match today

b) She told that she was lucky only that for winning the match

c) On winning match, she exclaimed that she was lucky that today

d) None of these

73. She said to her friend, "Raju worked very hard" (Change the speech)

a) She told her friend that Raju had worked very hard.

b) She said her friend that she had worked very hard.

c) She told her friend that Raju had worked hard.

d) None

74. It started to rain while we ........ cricket.

a) are playing b) were playing c) were palyed d) had played

www.sakshieducation.com

75. Kiran fell down while he was running ........... a boy.

a) into b) after c) over d) through

76. Anand is jealous ............ his brothers success.

a) of b) on c) into d) for

77. Add the right question tag "He is going to market".

a) was not he? b) is not he? c) do not he d) does he?

78. "Nani is as foolish as vani" (Choose the correct possitive degree)

a) Nani is more foolish than vani

b) Vani is more foolish than Vani

c) Vani is more foolish than Nani

d) Nani and vani are foolish enough to compare with each others

79. I had no money so I could not give anything to the beggar (Choose the correct simple form)

a) No money no beggar

b) I had no money to give the beggar

c) I had no money and don't give the beggar

d) None

80. He must confess his faults. He may thus escape punishment.

(combine into a simple sentence)

a) He must confess his faults when to escape punishment.

b) He must confess his faults to escape punishing.

c) He may escape punishment by confessing his faults.

d) None

81. Disciple (choose the correct synonym)

a) Teacher b) Student c) Friend d) Boss

82. Stigma (find out antonym)

a) Stain b) Blot c) Smelly d) Distinction

83. Medical examination of deadbody

a) Caesarian b) Psychologist c) Postmortem d) Dissection

www.sakshieducation.com

84. A hole and corner policy

a) To finish
b) Open policy
c) Secret, understand policy
d) Unreliable person

# English (Methodology)

85. The great vowel shift differential is

a) Old English to middle Engalish
b) Middle English to modern English
c) Modern English to early English
d) Middle French to middle English

86. SUCCESS - stands for

a) Strengthening and universalisation of quality and success to secondary schools
b) Strengthening and universalisation of quality in secondary schools
c) Security and universalisation of quality and strength in secondary schools
d) Sucess and universalisation in common complete education for secondary schools

87. English has ___________

a) 24 vowel sounds, 20 consonant sounds
b) 44 speech sounds in which 20 are consonants
c) 44 speech sounds in which 24 are vowel sounds
d) 44 speech sounds in which 24 are consonants sounds and 20 are vowel sounds

88. We do not use rising intonation in _________

a) Questions which can be answered with yes/no
b) Requests
c) Greetings
d) Question tags where the speaker is less certain of the remark

89. James asher____ is related to____

a) s-o-s approach
b) Transformational generative grammar
c) Bilingual method
d) Total physical response

90. Which of the following are suitable for the beginness of poetry?

a) Long narrative poems
b) Dramatic monologues
c) Epics and plays
d) Limericks and haikus

www.sakshieducation.com

# గణితం (కంటెంట్)

91. 200 + 70 + 5కు సంక్షిప్త రూపం?

ఎ) 2075 బి) 200705 సి) 275 డి) 20075

92. 3 5 6
+4 ( ) 0 కూడికలో బ్రాకెట్‌లో ఉండే సంఖ్య?
8 4 6

ఎ) 9 బి) 4 సి) 1 డి) 0

93. మేరి రూ. 65 కూరగాయలు కొంది. ఆమె వద్ద ఇంకా రూ. 35 మిగిలాయి. మేరి వద్ద మొదట ఉన్న రూపాయలు?

ఎ) రూ. 30 బి) రూ. 100 సి) రూ. 65 డి) రూ. 110

94. కింది సంఖ్యల్లో 8 గుణిజం కానిది?

ఎ) 16 బి) 24 సి) 32 డి) 36

95. రాజు పక్షులకు ప్రతిరోజు 250 గ్రాముల గింజలు చల్లుతాడు. నాలుగు రోజులలో అతడు చల్లిన గింజల బరువు?

ఎ) 10,000 గ్రా. బి) 1 కి.గ్రా. సి) 100 గ్రా. డి) ఏదీకాదు

96. 2తో భాగిస్తే శేషం 1 వచ్చే సంఖ్యలను ఏమంటారు?

ఎ) బేసి సంఖ్యలు బి) సరి సంఖ్యలు సి) ఎ, బి డి) ఏదీకాదు

97. 168481 సంఖ్య వీటి మధ్య ఉంటుంది?

ఎ) 160000 –165000 బి) 165000 –170000
సి) 170000 –175000 డి) 16500 –17000

98. 167+2054+32+1478= ?

ఎ) 3721 బి) 3631 సి) 3731 డి) 3831

99. ఒక వసతి గృహంలో రోజుకు 145 కిలోల బియ్యం ఖర్చవుతాయి. ఆగస్టు నెలలో ఎన్ని కిలోలు బియ్యం ఖర్చవుతాయి?

ఎ) 4350 కిలోలు బి) 4450 కిలోలు సి) 5495 కిలోలు డి) 4495 కిలోలు

www.sakshieducation.com

100. (8750 ÷ 250)×45 = ?

ఎ) 1570 బి) 1575 సి) 1675 డి) 1560

101. ఒక లీటరు పెట్రోలుతో ఒక మోటారు సైకిల్ 45 కి.మీ. దూరం వెళుతోంది. 10 లీ. పెట్రోలుతో ఎంత దూరం ప్రయాణించగలదు?

ఎ) 450 కి.మీ బి) 45 కి.మీ సి) 400 కి.మీ డి) 350 కి.మీ

102. $\frac{2}{3}\ \frac{5}{3}$ గడిలో ఉండాల్సిన సరైన గుర్తు?

ఎ) > బి) < సి) = డి) ఏదీకాదు

103. కింద ఇచ్చిన జతల్లో ఏవి సమాన భిన్నాలు?

ఎ) 7/3, 21/49 బి) 9/13, 36/12 సి) 14/63, 2/9 డి) 7/13, 35/63

104. దీర్ఘచతురస్రం పొడవు 5 సెం.మీ., వెడల్పు 4 సెం.మీ. అయిన దాని చుట్టుకొలత?

ఎ) 9 సెం.మీ. బి) 20 సెం.మీ. సి) 14 సెం.మీ. డి) 18 సెం.మీ.

105. రోమన్ సంఖ్యల్లో ఎన్ని రకాల గుర్తులున్నాయి?

ఎ) 7 బి) 8 సి) 6 డి) 9

106. ఏడంకెల మిక్కిలి పెద్ద సంఖ్యకు, ఆరంకెల మిక్కిలి చిన్న సంఖ్యకు గల తేడా?

ఎ) 99,89,999 బి) 98,99,999 సి) 99,98,999 డి) 99,99,899

107. 267372 కంటే 476321 ఎంత ఎక్కువ?

ఎ) 208949 బి) 267372 సి) 208939 డి) 208959

108. పదే పదే కూడితే దానిని .......... అంటారు?

ఎ) కూడిక బి) భాగహారం సి) తీసివేత డి) గుణకారం

109. ఒక బుట్టలో కొన్ని పళ్లు ఉన్నాయి. వాటిని కుప్పకు 4, 6, 8, 10 వంతున ఉంచడానికి వీలైతే కనీసం ఆ బుట్టలో ఉండే పళ్ల సంఖ్య?

ఎ) 80 బి) 160 సి) 120 డి) 130

110. ఒ క పాఠశాలలో మొత్తం పిల్లల్లో 2/3 భాగం బాలురు ఉన్నారు. బాలికల భాగం?

ఎ) 1/3 బి) 4/3 సి) 2/4 డి) 1/2

www.sakshieducation.com

111. $500+80+2+\frac{7}{10}+\frac{3}{100}+\frac{6}{1000}$ సంక్షిప్త రూపం ?

ఎ) 58.2736 బి) 582.736 సి) 5827.36 డి) 5.82736

112. ఒక పాఠశాలలో 480 బాలురు, 370 బాలికలున్నారు. బాలికలు, బాలుర నిష్పత్తి?

ఎ) 37 : 48 బి) 48 : 37 సి) 480 : 370 డి) పైవన్నీ

113. మొదటి n సహజ సంఖ్యల సగటు?

ఎ) $\frac{n(n+1)}{2}$ బి) $\frac{n+1}{4}$ సి) $\frac{n+1}{2}$ డి) $\frac{n(n+2)}{2}$

114. ఒక అద్దం చదరం ఆకారంలో ఉంది. దాని భుజం కొలత 12 సెం.మీ. అద్దం చుట్టుకొలత?

ఎ) 12 సెం.మీ బి) 24 సెం.మీ సి) 36 సెం.మీ డి) 48 సెం.మీ

## గణితం (మెథడాలజీ)

115. విద్యార్థుల ప్రవర్తనలో కలిగే పరివర్తనాలను ------ అంటారు?

ఎ) స్పష్టీకరణలు బి) బోధనా లక్ష్యాలు సి) విద్యా లక్ష్యాలు డి) అభిరుచులు

116. సంజ్ఞానాత్మక వికాసాన్ని గురించి అపూర్వ కృషి చేసినవారు?

ఎ) బ్లూమ్ బి) పియాజే సి) స్కిన్నర్ డి) యూక్లిడ్

117. మతిస్థిమితం లేనివారికి విద్య నేర్పడానికి కొత్తకొత్త పద్ధతులు ప్రవేశపెట్టినవారు?

ఎ) ఫ్రొబెల్ బి) జాన్ డ్యూయి సి) మాంటిస్సోరి డి) ఆర్మ్‌స్ట్రాంగ్

118. శిశు కేంద్రీకృత విద్య అని ఏ పద్ధతిని అంటారు?

ఎ) మాంటిస్సోరి పద్ధతి బి) కృత్య పద్ధతి
సి) ప్రాజెక్టు పద్ధతి డి) అన్వేషణ పద్ధతి

119. దీర్ఘ చతురస్రం పొడవు, వెడల్పు, చుట్టుకొలత, వైశాల్యాన్ని లెక్కించేందుకు వాడే బోధనోపకరణం?

ఎ) డామినో కార్డులు బి) ఘనాకారము కడ్డీలు
సి) నే పియర్ పట్టీలు డి) క్యూసినేయిర్ పట్టీలు

120. వంద అభ్యాసకులకు వరం లాంటిది?

ఎ) గణిత ప్రయోగశాల బి) గణిత క్లబ్బు
సి) గణిత గ్రంథాలయం డి) పై అన్నీ

www.sakshieducation.com

# పరిసరాల విజ్ఞానం (కంటెంట్)

121. మన శరీర నిర్మాణం పెరుగుదలకు ఉపయోగపడేవి?

ఎ) క్రొవ్వులు బి) మాంసకృత్తులు సి) ఖనిజాలు డి) లవణాలు

122. వ్యాధి నిరోధక శక్తిని కలిగించేవి?

ఎ) క్రొవ్వులు బి) ఖనిజ లవణాలు సి) మాంసకృత్తులు డి) ఏదీకాదు

123. క్యారట్‌లో ఉండే విటమిన్?

ఎ) విటమిన్ ఎ బి) విటమిన్ ఇ సి) విటమిన్ బి డి) విటమిన్ సి

124. కంటి చూపునకు ఉపయోగపడే విటమిన్?

ఎ) విటమిన్ సి బి) విటమిన్ ఇ సి) విటమిన్ డి డి) విటమిన్ ఎ

125. అన్ని రకాల ఆహార పదార్థాలను ఈ విధంగా పిలుస్తాం?

ఎ) సమతుల ఆహారం బి) ఘన ఆహారం

సి) ద్రవ పదార్థం డి) చలువ పదార్థం

126. మొలకెత్తిన విత్తనాల్లో ఉండే విటమిన్?

ఎ) విటమిన్ సి బి) విటమిన్ ఇ సి) విటమిన్ బి డి) ఏదీకాదు

127. మనం పీల్చుకున్న ఆక్సిజన్‌తో కూడిన గాలి ఊపిరితిత్తులకు చేరడాన్ని ఈ విధంగా అంటాం?

ఎ) కుహరం బి) వాయువు సి) ఉచ్ఛ్వాస డి) నిశ్వాస

128. ఉచ్ఛ్వాస, నిశ్వాసాలను కలిపి ఈ విధంగా అంటాం?

ఎ) ఆక్సిజన్ బి) వాయువు సి) ఉచ్ఛ్వాస ప్రాణం డి) శ్వాసక్రియ

129. కింది వాటిలో శ్వాసావయవం కానిది?

ఎ) ముక్కు బి) గాలిగొట్టం సి) ఊపిరితిత్తులు డి) గుండె

130. కార్బన్ డై ఆక్సైడ్ సున్నపు తేటను ఈ విధంగా మారుస్తుంది?

ఎ) తెల్లగా బి) నీలంగా సి) గోధుమ వర్ణం డి) పసుపు వర్ణం

131. మనం పీల్చేగాలిలో కార్బన్‌డై ఆక్సైడ్ ఈ విధంగా ఉంటుంది?

ఎ) ఎక్కువగా బి) తక్కువగా సి) మధ్యస్థంగా డి) ఏదీకాదు

132. ప్రథమ చికిత్సకు మొదటివాడు (ఆద్యుడు)?

ఎ) జేమ్స్ బి) ఫెర్రస్ సి) ఇస్‌మార్క్ డి) చాడ్విక్

133. ప్రథమ చికిత్సకు ఆద్యుడైన ఇస్మార్క్ ఏ దేశానికి చెందినవాడు?

ఎ) ఫ్రెంచ్ బి) ఇటలీ సి) స్పెయిన్ డి) జర్మనీ

134. కాలిన భాగాన్ని దేనితో కడగాలి?

ఎ) సల్ఫర్ బి) అయోడిన్ సి) చల్లని నీరు డి) వేడి నీరు

135. జీర్ణక్రియలో ఆహార పదార్థాలు ద్రవరూపంలోకి మారతాయి. దీనినే ఈ విధంగా అంటారు?

ఎ) ఖైమ్ బి) కీరా సి) ఎంజైమ్ డి) లీరా

136. ఆహారంలోని మాంసకృత్తులను ......... జీర్ణం చేస్తుంది?

ఎ) లెప్సిన్ బి) క్లోమా సి) జఠర రసం డి) ఇలియం

137. చిన్న పేగుల తొలిభాగం?

ఎ) కాలేయం బి) ఆంత్రమూలం సి) ఇలియం డి) ఏదీకాదు

138. పైత్యరసాన్ని స్రవించే గ్రంథి?

ఎ) జీర్ణాశయం బి) కాలేయం సి) పెద్దపేగు డి) చిన్నపేగు

139. క్లోమం స్రవించే రసం?

ఎ) పైత్యరసం బి) ఇలియం సి) క్లోమరసం డి) ఖైమ్

140. చిన్న పేగుల అంతిమ భాగాన్ని ఈ విధంగా అంటాం?

ఎ) నిర్జనం బి) ఇలియం సి) పాయువు డి) శోషణం

141. జీర్ణమైన ఆహారాన్ని మొదట ఇవి గ్రహిస్తాయి?

ఎ) చూషకాలు బి) ఇలియం సి) శోషణం డి) ఏదీకాదు

142. జీర్ణమైన ఆహారం చిన్న పేగుల గోడల ద్వారా రక్తంలో కలవటాన్ని ఈ విధంగా అంటాం?

ఎ) శోషణము బి) మార్పు సి) రసాయన క్రియ డి) జీవక్రియ

143. చిన్న పేగులో జీర్ణం కాని ఆహారం ఇక్కడకు చేరుతుంది.

ఎ) పెద్ద పేగు బి) కాలేయం సి) ఇలియం డి) ఏదీకాదు

144. పెద్ద పేగు జీర్ణంకాని ఆహారాన్ని ఈ విధంగా మారుస్తుంది.

ఎ) బాక్టీరియా బి) నీరు సి) శోషణం డి) క్లోమం

www.sakshieducation.com

# పరిసరాల విజ్ఞానం (మెథడాలజీ)

145. వైఖరి అనేది దేనికి సంబంధించింది?

ఎ) జ్ఞానరంగం బి) చలనాత్మక రంగం
సి) ప్రక్రియ డి) భావావేశ రంగం

146. సామాన్య విషయం నుంచి ప్రత్యేక అంశానికి వెళ్ళే పద్ధతి?

ఎ) విశ్లేషణ పద్ధతి బి) సమస్యా పద్ధతి
సి) నిగమన పద్ధతి డి) సాపేక్ష పద్ధతి

147. ప్రకల్పనా పద్ధతిని రూపొందించిన వారు?

ఎ) స్టీవెన్సన్ బి) స్టీఫెన్ సి) స్టీవర్ డి) స్మిత్

148. పాఠ్య ప్రణాళిక నిర్మాణానికి సంబంధించిన సూత్రం?

ఎ) సంపూర్ణ అభ్యసన అనుభవ సూత్రం బి) దూరదృష్టి సూత్రం
సి) సృజనాత్మక సూత్రం డి) పైవన్నీ

149. ఆర్థిక వనరులకు ఉదాహరణగా దేనిని చెప్పుకోవచ్చు?

ఎ) జలవిద్యుత్ కేంద్రం బి) అణు విద్యుత్ కేంద్రం
సి) థర్మల్ విద్యుత్ కేంద్రం డి) బ్యాంకింగ్ వ్యవస్థ

150. చారిత్రక వనరు కానిది?

ఎ) కోట బి) దేవాలయం సి) శాసనం డి) పోస్టాఫీస్

## సమాధానాలు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) ఎ | 2) డి | 3) ఎ | 4) సి | 5) బి | 6) డి | 7) బి |
| 8) సి | 9) ఎ | 10) సి | 11) బి | 12) ఎ | 13) సి | 14) ఎ |
| 15) బి | 16) సి | 17) సి | 18) బి | 19) బి | 20) సి | 21) బి |
| 22) డి | 23) సి | 24) బి | 25) డి | 26) ఎ | 27) డి | 28) ఎ |
| 29) సి | 30) ఎ | 31) సి | 32) బి | 33) బి | 34) డి | 35) సి |
| 36) బి | 37) సి | 38) ఎ | 39) బి | 40) సి | 41) ఎ | 42) ఎ |
| 43) సి | 44) డి | 45) డి | 46) డి | 47) ఎ | 48) డి | 49) సి |
| 50) డి | 51) సి | 52) డి | 53) డి | 54) ఎ | 55) సి | 56) బి |
| 57) ఎ | 58) సి | 59) బి | 60) సి | 61) బి | 62) సి | 63) డి |

www.sakshieducation.com

www.sakshieducation.com

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 64) బి | 65) ఎ | 66) సి | 67) ఎ | 68) సి | 69) ఎ | 70) ఎ |
| 71) ఎ | 72) సి | 73) ఎ | 74) బి | 75) సి | 76) ఎ | 77) బి |
| 78) సి | 79) బి | 80) సి | 81) బి | 82) డి | 83) సి | 84) డి |
| 85) బి | 86) ఎ | 87) డి | 88) డి | 89) డి | 90) డి | 91) సి |
| 92) ఎ | 93) బి | 94) డి | 95) బి | 96) ఎ | 97) బి | 98) సి |
| 99) డి | 100) బి | 101) ఎ | 102) బి | 103) సి | 104) డి | 105) ఎ |
| 106) బి | 107) ఎ | 108) డి | 109) సి | 110) ఎ | 111) బి | 112) ఎ |
| 113) ఎ | 114) డి | 115) ఎ | 116) బి | 117) సి | 118) బి | 119) ఎ |
| 120) సి | 121) బి | 122) బి | 123) ఎ | 124) డి | 125) ఎ | 126) సి |
| 127) సి | 128) డి | 129) డి | 130) ఎ | 131) బి | 132) సి | 133) డి |
| 134) సి | 135) ఎ | 136) సి | 137) బి | 138) బి | 139) సి | 140) బి |
| 141) ఎ | 142) ఎ | 143) ఎ | 144) బి | 145) డి | 146) సి | 147) ఎ |
| 148) డి | 149) డి | 150) డి | | | | |

www.sakshieducation.com

www.sakshieducation.com